batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

1 ఆగస్టు 2026
శనివారం

### ఫారెస్ట్ అధికారి ఇంట్లో

## రూ.26 లక్షల నగదు చోరీ

### మాజీ జడ్పీటీసీ సభ్యురాలి భర్తపై అనుమానం

వెబ్ డెస్క్, బతుకమ్మ :కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీశాఖ అధికారికి చెందిన అద్దె ఇంట్లో రూ.26 లక్షల నగదు చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది



02



### విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం

## టామ్‌కాం కీలక పాత్ర పోషించాలి

02



తెలంగాణ
సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ :విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందాలనుకునే వారికి అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలు నిర్వహించడంతో పాటు పాస్‌పోర్టులు, విదేశీ ఉద్యోగ అవకాశాల కల్పన బాధ్యతను తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కాం) తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాలకు వెళ్లే కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోకుండా సమగ్ర వ్యవస్థను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. శక్తి శాఖపై మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్యప్రాచ్య దేశాలకు ఉపాధి కోసం వెళు_తున్నారని, సరైన మార్గదర్శకాలు లేక పలువురు ఏజెంట్ల మోసాలకు గురవుతున్నారని సీఎం పేర్కొన్నారు.విదేశీ కంపెనీలతో టామ్‌కాం నేరుగా ఒప్పందాలు చేసుకోవాలని సీఎం సూచించారు. ఆయా దేశాల్లోని మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు ఉంటే, విదేశాలకు వెళ్లిన కార్మికులకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు చర్చలు జరిపి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



02

## కేసులా...

# లైట్ తీసుకో...

### మిల్లర్‌లకు అభయ హస్తం...

### ఆర్ఆర్ యాక్ట్ అసలే వద్దు ... అరెస్టల గురించి పట్టించుకోవద్దు

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 22 న రూరల్ మండలం ఖానాపూర్ - కాలూరు శివారులోని రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు ఉమ్మడి జిల్లా ను షేక్ చేస్తున్నాయి.. ఉమ్మడి జిల్లాను వ్యవసాయ పారిశ్రామికంగా పేరు గాంచిన 700 రైస్ మిల్లులపై దాడులు జరుగడం కేసులు నమోదు కావడం కొత్త కాదు కానీ... సీఎంఆర్ (కస్టమ్ మిలింగ్ రైస్) కోసం కేటాయించిన ధాన్యం ను మర (మిలింగ్) చేసి ఎఫ్సి ఐ ( ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ) కు అప్పగించకుండా ఎగవేత లేదా ధాన్యం ను దారి మల్లించిన వారిపై దాదాపు రూ.70 కొట్ల సీఎంఆర్ బకాయిలా కోసం రెండు రైస్ మిల్లర్ ల యజమానుల పై కేసులు నమోదు కావడం చర్చనియశాంగ మారింది. కేసుల నమోదు సరే బ్లాక్ లిస్ట్, రెవిన్యూ రెకవరీ యాక్ట్ లను అమలు చేస్తారా లేదా చర్చ జరుగుతుంది.. ఇందూర్ జిల్లా లో రైస్ మిల్లులలలో సీఎంఆర్ బకాయిల కోసం జరిగిన విజిలెన్స్ దాడుల వెనుక పెద్ద తతంగా  జరిగినట్టు సమాచారం.. సంబంధిత శాఖ అధికారులకు సమాచారం లేకుండా జరిగిందని ఒక వాదన ఉండగా, జిల్లాకు చెందిన అధికార పార్టీ అగ్ర నేత కు తెలియకుండా జరిగిందని మరో వాదన ఉంది. ఈ నేపథ్యం లొనే కేసులు నమోదు వరకు సమాచారం లేకుండా జరిగిందని తరువాత చర్యలు ఉండవద్దని బడా నేత అభయహస్తం ఇచ్చినట్టు  తెలుస్తుంది.. నిజామాబాద్ రైస్ మిల్లులు ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆయా పార్టీలా ఏమ్మెల్యే లు లేదా అగ్రనేతల పంచన చేరడం అనవాయితీ గా ఉంది. వారు ప్రతి సీజన్ లో రైతు లు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తూకం లో కోతల లో వాటాలు అనే ఆరోపణలు ఉన్నాయి.మిల్లర్ లకు ధాన్యం (సీఎంఆర్ )కేటాయింపుల విషయం లో పరస్పర సహకారం ఉంటుంది అనే విషయం అందరికి తెలిసిందే..ఇప్పుడు జిల్లాలో నమోదయినా కేసుల విషయం లో ముందుకు వెళ్ళవద్నని పెద్ద నేత అభయం ఇచ్చినట్టు తెలిసింది.రైస్ మిల్లుల తో రాజకీయ బంధం ఈనాటి ది కాదు.. మిల్లర్లు పొలిటికల్ లీడర్స్ కు ఫండింగ్ చేస్తారు అనేది జగమెరిగిన సత్యం.. ఉమ్మడి జిల్లాలో  రైస్ మిలింగ్ దందా లో ఉన్నవారు పాలిటిక్స్ నడుపుతున్నారు..



02

## నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

### ఫార్ములా ఈ కార్ కేసు ఆగస్టు 25కు వాయిదా

హైదరాబాద్, బతుకమ్మ :తనపై నమోదైన కేసులు ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని అడ్డుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. అంతిమంగా నిజమే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌లో

## వసూళ్ల పై విచారణకు ఆదేశాలు



02

బిచ్కుంద, బతుకమ్మ :అంతర్రాష్ట్ర సరిహద్దు ద్వారా జరిగే మద్యం, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన సలబత్‌పూర్ చెక్‌పోస్ట్ లో జరుగుతున్న వసూళ్ల పై అబ్కారి శాఖ విచారణకు ఆదేశించింది.

### నర్సంపేట పేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి

# కన్నుమూత

### ఐదు రోజులగా చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి

కన్నీటి సంద్రమైనా నల్లబెల్లి..



02

నల్లవెల్లి, బతుకమ్మ :తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూశారు.

# నర్సంపేట పేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ నెల 26న అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించక ఆయన తుదిశ్వాస విడిచారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్తతో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ వర్గాల్లో విషాదం నెలకొంది. తెలంగాణ ఉద్యమంలో ఆయనతో కలిసి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ కన్నీటి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

. . . ఉద్యమమే ఊపిరిగా సాగిన ప్రయాణం

తెలంగాణ మలిదశ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు ప్రత్యేకంగా నిలిచింది. ఉద్యమం కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల ఆకాంక్షగా మారేలా చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన ముందుండేవారు. రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన అనేక ఉద్యమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ఆయన, తెలంగాణ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసు కేసులు, అరెస్టులు, లాఠీ దెబ్బలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ఉద్యమంలో కొనసాగారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన రాజకీయ జీవితాన్ని మలుచుకున్నారు.

. . . కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా

2001 లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన సమయంలోనే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. అప్పటి నుంచి చివరి వరకు పార్టీతోనే కొనసాగారు. కేసీఆర్‌కు అత్యంత నమ్మకమైన సహచరుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎనిమిదేళ్ల పాటు పనిచేసిన ఆయన పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. వరంగల్‌లో జరిగిన 'వరంగల్ గర్జన' సభ విజయవంతం కావడంలో ఆయన కృషి మరువలేనిది.

. . . ఎమ్మెల్యేగా ప్రజలకు చేరువ

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో తొలిసారి నర్సంపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయితే ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ 2018 ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2023 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2023 ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత కూడా రాజకీయాలకు దూరం కాలేదు. నియోజకవర్గ ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజా జీవితంలో చురుగ్గా కొనసాగారు.

. . . రాజకీయ ప్రస్థానం

1974 ఆగస్టు 6న వరంగల్ జిల్లా నల్లబెల్లిలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి, యువజన విభాగాల ద్వారా ప్రారంభించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ ప్రభావంతో టీఆర్ఎస్‌లో చేరి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. జెడ్పీటీసీగా, జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా, ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ కన్వీనర్‌గా, జిల్లా అధ్యక్షుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్ది సుదర్శన్ రెడ్డి వివాహం చేసుకున్నారు. 2018 మార్చి 28న తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో లక్ష్మీప్రసన్న అలియాస్ స్వప్నను వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి కేసీఆర్ హాజరయ్యారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

. . . నివాళులు అర్పించిన కేసీఆర్, రేవంత్ రెడ్డి

పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆప్త మిత్రుడిని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని పేర్కొంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పెద్ది మృతిపై సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ జ్వాలల నుంచి ప్రజా సేవ వరకు సాగిన పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్థానం ఇప్పుడు ఒక జ్ఞాపకంగా మిగిలిపోయింది.

# సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌లో వసూళ్ల పై విచారణకు ఆదేశాలు

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలబత్ పూర్ చెక్‌పోస్ట్ లో ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 29 న రాజస్థాన్ నుంచి వచ్చిన ఒక ట్రక్కు ను చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో  వాహనం దాటాలి అంటే రూ. 200 ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ట్రక్ డ్రైవర్ సంబంధిత సిబ్బంది వసూళ్ల డిమాండ్ ను, చెక్ పోస్ట్ లో అధికారులు ఉన్న వీడియో ను తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేయడం తో ఈ విషయం వెలుగు లోకి వచ్చింది. సంబందించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అయినా విషయం విధితమే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వెంటనే ప్రాథమిక విచారణకు ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఘటనకు సంబంధించి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సని గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశంపై శాఖాపరమైన పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, విచారణ నివేదికను కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (నోడల్ అధికారి)కి సమర్పించినట్లు తెలిసింది. సదరు కానిస్టేబుల్‌పై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని సిఫారసు చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు విశ్వసనీయ సమాచారం . అయితే చెక్ పోస్ట్ లో జరిగే వసూళ్ల వ్యవహారం అధికారులకు తెలియదా అనే అనుమానాలు తలేత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కానిస్టేబుల్ ను బలి చేసి అక్కడ మిగిలిన అధికారులను తప్పించే ప్రయత్నం జరుగుతుంది అనే విమర్శలు లేకపోలేదు...

ఓఉమ్మడి నిజామాబాద్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలో సలబత్ పూర్ లో అబ్కారి శాఖ అంతరాష్ట్ర  చెక్ పోస్ట్ నిర్వహిస్తుంది. అక్కడ గతంలో ఇంటిగ్రటేడ్ చెకపోస్ట్ ఉండగా ముందుగా వాణిజ్య పన్నుల శాఖ ది జీఎస్టీ అమల్లో కి రాగానే ఎత్తివేసారు. గత ఏడాది రవాణా శాఖ చెక్ పోస్ట్ ఎత్తి వేశారు. అక్కడ మిగిలిన అబ్కారి డిపార్ట్మెంట్ చెక్ పోస్ట్ కాసులు కురిపిస్తుంది.. అక్కడ డ్యూటీ కోసం, పోస్టింగ్ లకు లక్షలు లంచం ఇచ్చిమరి విధుల్లో చేరుతారని టాక్. గతం లో ఆ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు పలు మార్లు జరిగాయి. కానీ ప్రభుత్వంకు ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్ శాఖ ను ఉద్యోగులు, సిబ్బంది వసూళ్ల కు అడ్డాగా మార్చారు అనే ఆరోపణలు ఉన్నాయి.

. . . అబ్కారి శాఖ ను వివాదాలు వీడేనా

నిజామాబాద్ డివిజన్ ఎక్సైజ్ శాఖ ను వివాదాలు ఇప్పుడే వీడేలా లేవు. గత నెలలో నిజామాబాద్ ఈఎస్ మల్లా రెడ్డి ఆదాయం కు మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లాలో అధికారుల మామూళ్ళ వ్యవహారం రచ్చకక్కింది. గత నెలలో నిజామాబాద్ డీసీ తోపాటు ఎసి, నిజామాబాద్, కామారెడ్డి ఈ ఎస్ లను కొత్త వారిని నియమించిన విషయం విధితమే. మే మాసం లో బిచ్కుంద అబ్కారి ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ 2 లక్షలు లంచం తీసుకుంటు ఏసీబీ కి దొరికిన విషయం తెలిసిందే. ఇప్పుడు చెక్ పోస్ట్ కేంద్రం గా జరుగుతున్న అక్రమ వసూళ్ళ ఆశాఖాకు కొత్త తల నొప్పులు తెచ్చాయి. ఈ వ్యవహారం లో అధికారులు విచారణ లో ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఫారెస్ట్ అధికారి ఇంట్లో రూ.26 లక్షల నగదు చోరీ

. ఈ ఘటనలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలి భర్త ప్రమేయం ఉన్నట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, బాధితుడి ఫిర్యాదు ప్రకారం.. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్‌కు చెందిన అటవీశాఖ అధికారి గుడిమల్ల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా తీగలగుట్ట మణికేశ్వర నగర్‌లో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఇటీవల స్వగ్రామంలో ఉన్న వ్యవసాయ భూమిని విక్రయించి వచ్చిన రూ.26 లక్షల నగదును ఇంట్లోని బెడ్‌రూమ్ బీరువాలో భద్రపరిచినట్లు తెలిపారు. కొంతకాలం తర్వాత డబ్బు అవసరం రావడంతో బీరువా పరిశీలించగా తాళం ధ్వంసమై ఉండటంతో పాటు నగదు కనిపించలేదని గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. గతంలో తన ఇంట్లో ల్యాప్‌టాప్ చోరీ చేసిన వ్యక్తే ఈ చోరీకి పాల్పడి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే, గత నెలలో తన ఇంటికి వచ్చిన మంథని మాజీ జడ్పీటీసీ సభ్యురాలి భర్త తగరం శంకర్‌లాల్‌పై కూడా బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. విచారణలో లభించిన ఆధారాల మేరకు శంకర్‌లాల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే, ఈ ఘటనలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం

# టామ్‌కాం కీలక పాత్ర పోషించాలి

విదేశాలకు కార్మికులను పంపించే ఏజెంట్ల వివరాలను సేకరించి, వారి ద్వారా వెళ్లే ప్రతి వ్యక్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. టామ్‌కాం పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విదేశీ ఉద్యోగాలకు వెళ్లే వారికి లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవి), హెవీ మోటార్ వెహికల్ (హెచ్ఎంవి) డ్రైవింగ్‌లోనూ శిక్షణ అందించాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పరిశోధన, నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర విదేశీ భాషలు నేర్చుకునేందుకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విదేశీ భాషల బోధనకు స్థానిక నిపుణులతో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను కూడా తీసుకురావాలని సీఎం పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల మాదిరిగానే బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందే వారికి కూడా స్కాలర్‌షిప్‌లు అందించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలని సీఎం తెలిపారు. చదువుతో పాటు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా విద్యార్థులకు స్టైఫండ్ లభించడమే కాకుండా భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందుతాయని చెప్పారు. ఏటీసీల్లో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటి నిర్వహణకు నిపుణుల అవసరం ఉందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ అవసరమని తెలిపారు. దేశీయంగానూ, అంతర్జాతీయంగానూ నర్సింగ్ సేవలకు భారీ డిమాండ్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇంటికో నర్సు అవసరం ఏర్పడుతోందని తెలిపారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

ఫార్ములా – ఈ కార్ రేస్ కేసు విచారణకు హాజరయ్యే ముందు ఆయన సోషల్ మీడియా ద్వారా తన స్పందనను వెల్లడించారు. రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసును తెరపైకి తీసుకొచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై కుట్రపూరితంగా కేసు నమోదు చేశారని విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

. . . నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన కేటీఆర్

ఫార్ములా – ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్ శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఏ – 1 గా ఉన్న ఆయనకు కోర్టు రూ. లక్ష పూచీకత్తు, ఇద్దరు వ్యక్తులతో షూరిటీ సమర్పించాలని ఆదేశించింది. కేటీఆర్‌తో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి కూడా కోర్టులో పూచీకత్తులు సమర్పించారు. అనంతరం కేసు తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

. . . 77 పేజీల చార్జిషీట్ దాఖలు చేసిన ఏసీబీ

ఫార్ములా–ఈ ఆర్గనైజేషన్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులు మళ్లించారనే ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో మార్చి 23న 77 పేజీల చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసింది. చార్జిషీట్‌లో 14 మంది సాక్షులను ప్రస్తావిస్తూ, కేటీఆర్‌తో పాటు ఐదుగురిపై ఆరోపణలు నమోదు చేసింది. అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ నిర్వహణ నిర్ణయం తన సొంత నిర్ణయం కాదని కేటీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా నిలబెట్టాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం సమిష్టిగా ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్రక్రియలో అధికారులు, నిపుణుల సూచనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి లక్ష్యంతో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం నేరాలుగా చూపిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## కేసులా ... లైట్ తీసుకో ...

మున్సిపల్, జిల్లా పరిషత్ మొదలుకొని ఏమ్మెల్యే, ఏమ్మెల్సీ లుగా మొదలుకొని ఎంపీ లుగా పోటీలో నిలిచిన చరిత్ర ఉంది. దాదాపు మూడు దశాబ్దల ఎన్నికల సరళి, పోటీ లీడర్ ల మిలర్ల దోస్తానా తెలుసు..పార్టీ లు ఏమైనా మనకు అభయం ఇచ్చేవారు ఉంటే చాలు కొనుగోలు సమయం లో ధాన్యం సేకరణలో (కడ్త ) పేరిట కోతలు విధించి కోట్లను కొల్లగొట్టడం రివాజు గా వస్తుంది. ఇక ధాన్యశీ కేటాయింపు లో లీడర్ లు చెప్పినట్టు అధికారులు వద్ద కేటీయించే క్విడ్ ప్రో పద్ధతి లో దందా జరుగుతుంది. ఈ నెపత్యం లో వాల్లు వాటాలు ఇవ్వడం.. వీళ్ళ కేసులు, రికవరీ సమయం లో గట్టి చర్యలు లేకుండా చూసుకునే పరస్పర సహకారం కొనసాగుతుంది. ఈ కారణం గా నే జిల్లా లో కొత్త కేసుల విషయం లో విచారణ జరిగిన చర్యలు ఉండవు అనే టాక్ నడుస్తుంది.

## ఉపాధ్యాయ వృత్తి ఆదర్శమైనది




మోర్తాడ్, బతుకమ్మ : ఉపాధ్యాయ వృత్తి విలువలతో కూడినదని ఎందరికో ఆదర్శమైనదని పదవి విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డీకే జగదీశ్వర్ అన్నారు. ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం మోర్తాడ్ మండలంలో ని దోన్ కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిలో  31 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణంలో ఎందరో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడిన వారి సేవలను, వృత్తిపట్ల గౌరవం, బాధ్యతలను సామాజిక కార్యక్రమాలను నాయకత్వ లక్షణాలను గుర్తు చేసుకోవడమైనది ఇంతకాలం విద్యార్థులకు విశేష సేవలు అందించిన ఆయన ఉద్యోగ విరమణ అనంతరం కూడా మంచి జీవితాన్ని పొందాలని ఉపాధ్యాయ బృందం కోరుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన్, డీకే గంగామని, సురేష్, రాజ్, నారాయణ,  మాణి ఒక్యం, మధు, రఘునాథ్, సబిత, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు పోటీ పోశెట్టి, మధు, రజినీకాంత్, నాన్ టీచింగ్ సిబ్బంది కిరణ్, భోజన్న, పరిమళ కుటుంబ సభ్యులు శ్రీమతి గంగామణి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసంలో గ్రామదేవతలను పూజించేది "ఊర పండుగ"

## ఖిల్లా నుంచి దుబ్బ వరకు రూట్ మ్యాప్ పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఆషాఢ మాసంలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ రోజును ఇందూరులో ఊరపండగ గా నిర్వహిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఖిల్లా వద్ద గల అమ్మవార్ల గద్దె నుంచి గాజులపేట్, పెద్ద బజార్ మీదుగా వెళ్లే అమ్మవార్ల రూట్ మ్యాప్ ను శుక్రవారం పరిశీలించారు. అలాగే మామిడి చెట్టుతో నిష్ఠగా చేసే దేవుళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ నెల 2న ఇందూరులో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండగ ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గద్దెను శ్రీ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అదనపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గద్దె ఎత్తును కూడా పెంచినట్లు తెలిపారు. అలాగే గాజుల పేట లో "సరి" వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాల పండుగ సాంప్రదాయంగా వస్తుందని గుర్తు చేశారు. ఇందూరులో అన్ని కుల సంఘాలు ఐక్యంగా నిర్వహించుకునే అతిపెద్ద పండగ ఊర పండగ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను కొలిచే సంప్రదాయం ఇందూరులో మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు బంటు రాజేశ్వర్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, పసునూరి రాము, బెల్లాల్ శశాంక్, వైష్ణవి సుధా, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరపండుగ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఇందూరు నగర ఊరపండుగను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించనున్న శోభాయాత్ర ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా నగరంలో ఊరపండుగ సందర్భంగా ప్రతిష్ఠించనున్న అమ్మవారి విగ్రహాల తయారీ కేంద్రాలను, సంబంధిత రహదారులను కమిషనర్ సందర్శించారు. కళాకారులతో మాట్లాడి విగ్రహాల తయారీ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించే మార్గాన్ని పరిశీలిస్తూ భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, ప్రజల రాకపోకల నిర్వహణపై అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. తదనంతరం సిర్నపల్లి గడికి చేరుకున్న పోలీస్ కమిషనర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సర్వసమాజ సమితి సభ్యులతో సమావేశమై ఊరపండుగ నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, శాంతిభద్రతల అంశాలపై చర్చించారు. ఊరపండుగను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పర్యటనలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, మలేష్, నిజామాబాద్ టౌన్ సీఐ శ్రీనివాసరాజ్, టౌన్-1 ఎస్‌హెచ్‌ఓ రఘుపతి, రూరల్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్, టౌన్-4 ఎస్‌హెచ్‌ఓ సతీష్, టూ టౌన్ ఎస్ఐ యాదగిరి గౌడ్, సర్వసమాజ్ కన్వీనర్ రామర్తి గంగాధర్, కార్యదర్శి బంటు రాజేశ్వర్, సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ దరఖాస్తులు 100% నమోదు చేయాలి

## మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపెల్లి శ్రీనివాస్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికుల పిల్లలకు అందించే ఆన్‌లైన్ స్కాలర్షిప్ దరఖాస్తుల నమోదును వంద శాతం పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీడీ కంపెనీల యాజమాన్యాలు, కమిషన్ దారులు, బీడీ కార్మిక సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి బీడీ కార్మికుడి పిల్లలకు స్కాలర్షిప్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్‌లకు విధించిన వార్షిక ఆదాయ పరిమితి రూ.1.20 లక్షల నిబంధనను తొలగించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీడీ వెల్ఫేర్ హాస్పిటల్ డిస్పెన్సరీలో వైద్యాధికారి డాక్టర్ మహేష్ బాబుకు మరో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, బీడీ వెల్ఫేర్ ఆసుపత్రులు, డిస్పెన్సరీల ద్వారా ప్రతి బీడీ కార్మికుడికి డిజిటల్ హెల్త్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రకాల మందులను డిస్పెన్సరీల్లో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రతి కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, నర్సులు, ఇతర సిబ్బందిని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. టీబీ, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరించేలా ప్రత్యేక పథకాలు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని బీడీ కార్మికులకు సంచార వైద్యశాలల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికుల కోసం 500 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్‌ల మొత్తాన్ని పెంచాలని కూడా వెల్ఫేర్ కమిషనర్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ లేబర్ (న్యూఢిల్లీ)లకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# రాకపోకలు పునరుద్ధరించిన సదాశివనగర్ పోలీసులు



కామారెడ్డి, బతుకమ్మ :భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఉట్నూర్ గ్రామంలో రోడ్డుపై భారీ చెట్టు కూలిపోవడంతో శుక్రవారం వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే సదాశివనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో రోడ్డుపై పడిన చెట్టును వేగంగా తొలగించారు. అనంతరం రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో సత్వర స్పందనతో ప్రజలకు సేవలందిస్తున్న కామారెడ్డి జిల్లా పోలీసులు మరోసారి తమ విధి నిర్వహణలో నిబద్ధతను చాటిచెప్పారు. స్థానికులు పోలీసుల తక్షణ స్పందనను అభినందించారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి


## డీఈఓకు బీసీ విద్యార్థి సంఘం వినతి



నిజామాబాద్ అర్బన్, బతుక మ్మ :నందిపేట్ మండలం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీం ఈ మేరకు బీసీ విద్యార్థి సంఘం ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈ ఓ) అశోక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు షిఫ్టింగ్ అనుమతి (షిఫ్టింగ్ పర్మిషన్), ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీ లేవని ఆరోపించారు. అలాగే, విద్యార్థులను పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాలను జూలై 4 న సంబంధిత విద్యాశాఖ అధికారులు, నందిపేట్ ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పాఠశాల యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. అంతే కాకుండా కనీస మౌలిక సదుపాయాలు లేకుం డా, చిన్నపాటి వర్షానికే పాఠశాల ప్రాంగణం బురదమయంగా మా రుతున్నప్పటికీ తగిన ఏర్పాట్లు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల యాజమాన్యంపై విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన నిజమైతే గుర్తింపును రద్దు చేయాలని డీఈఓను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, అరవింద్, నందు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పు తీర్చకుండా కంకర రాళ్లకు బంగారం పూత పూసి మోసం

## డిచ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :అప్పు తీర్చాల్సిన వ్యక్తి, కంకర రాళ్లకు బంగారం పూత పూసి వాటిని బంగారు రాళ్లుగా నమ్మించి మోసం చేసిన ఘటన నిజామాబాద్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ నగరంలోని హమాల్వాడీకి చెందిన రమేష్‌కు శ్రీనివాస్ అనే వ్యక్తి గతంలో రూ.1.30 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొంతకాలంగా అప్పు తిరిగి చెల్లించాలని రమేష్ ఒత్తిడి చేయడంతో, తనకు గుప్తనిధులు లభించాయని, అందులో విలువైన బంగారు రాళ్లు ఉన్నాయని శ్రీనివాస్ నమ్మించాడు. అప్పు బదులుగా ఆ బంగారు రాళ్లను తీసుకోవాలని రమేష్‌ను ఒప్పించిన శ్రీనివాస్, నిజామాబాద్‌లో కాకుండా డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌కు రావాలని సూచించాడు. అలాగే, అక్కడికి వచ్చేటప్పుడు అదనంగా రూ.32 వేల నగదు తీసుకురావాలని కోరాడు. శ్రీనివాస్ చెప్పిన ప్రకారం ఘన్‌పూర్‌కు వెళ్లిన రమేష్‌కు నాలుగు కుండల్లో నాలుగు బంగారు రాళ్లను అందజేశాడు. అయితే రాళ్లపై అనుమానం రావడంతో పరిశీలించగా, అవి కంకర రాళ్లకు బంగారం రంగు పూత పూసి తయారు చేసినవని గుర్తించాడు. తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు రమేష్ వెంటనే డిచ్‌పల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# మానవత్వం చాటిన ఆర్ఎస్ఐ ప్రసన్న

### అత్యవసర సమయంలో రక్త దానం




కామారెడ్డి, బతుకమ్మ :అత్యవసర పరిస్థితిలో సకాలంలో రక్తదానం చేసి ఓ మహిళకు ప్రాణదాతగా నిలిచారు రిజర్వ్ ఎస్ఐ సాయి ప్రసన్న. ఆయన చేసిన సేవపై ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అభినందనలు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇందిర (22) అనే మహిళకు శస్త్రచికిత్స కోసం అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరమైంది. అయితే జిల్లా రక్తనిధి కేంద్రాల్లో ఆ గ్రూప్ రక్తం అందుబాటులో లేకపోవడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు డాక్టర్ బాలును సంప్రదించారు. వెంటనే స్పందించిన డాక్టర్ బాలు, రిజర్వ్ ఎస్ఐ సాయి ప్రసన్నను సంప్రదించగా, ఆయన ఆలస్యం చేయకుండా రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్‌లో ఓ నెగెటివ్ రక్తాన్ని దానం చేసి మహిళకు అవసరమైన రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తూనే అత్యవసర సమయంలో రక్తదానం చేసి మహిళ ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన సాయి ప్రసన్న సేవాభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సైఫ్, బట్టు భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.




# తీగల వాగులో ఉధృతంగా వరద ప్రవాహం

### ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



ఏర్గట్ల, బతుకమ్మ :గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షకొండ రోడ్డుకు సమీపంలోని తీగల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో వాగులో నీటి ప్రవాహం పెరిగింది. వర్షకొండ – ఏర్గట్ల గ్రామాల మధ్య వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఏర్గట్ల మండల తహసీల్దార్ జె. మల్లయ్య, స్థానిక ఎస్సై రాజేశ్వర్, ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది కలిసి ప్రజలను అప్రమత్తం చేశారు. భారీగా ప్రవహిస్తున్న వరదల నేపథ్యంలో ప్రజలు వాగు సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. అయితే తీగల వాగులో వరద ఉధృతిని చూసేందుకు కొంతమంది గ్రామస్థులు వర్షంలోనే అక్కడికి చేరుకుని ప్రవాహాన్ని పరిశీలించారు.



# ఆన్‌లైన్ గేమింగ్ మోసాల గుట్టు రట్టు

### ఇద్దరు అరెస్ట్






కామారెడ్డి, బతుకమ్మ :ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో పెట్టుబడులు పెట్టిస్తామని నమ్మించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టును కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం కేసు వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డి మండలానికి చెందిన భూక్య నవీన్ అలియాస్ నరేష్ (26) విదేశాల్లోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేసే సమయంలో ఖీబ్‌బతీవ9.ఏశీఎ అనే ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించాడు. అనంతరం స్వదేశానికి వచ్చిన అతడు వాట్సాప్ ద్వారా పలువురికి గేమింగ్ లింకులు పంపిస్తూ నెట్‌వర్క్‌ను విస్తరించాడు. పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించి బాధితుల పేర్లతో యూజర్ ఐడీలు సృష్టించేవాడు. వెబ్‌సైట్‌లో నేరుగా చెల్లింపులు చేయలేని వారి నుంచి తమ యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా నగదు స్వీకరించి, ఆ మొత్తాన్ని వెబ్‌సైట్‌లో జమ చేసేవారు. ఇందుకు వారికి ఐదు శాతం కమిషన్ లభించేదని విచారణలో తేలింది. ఈ వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా అనేక మంది మోసపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. విశాఖపట్నం వెళ్లేందుకు కామారెడ్డి బస్టాండ్ వద్ద ఉన్న సమయంలో నిందితులు భూక్య నవీన్ అలియాస్ నరేష్‌తో పాటు భూక్య ప్రవీణ్ (23)ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్, నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, రామారెడ్డి ఎస్ఐ మురళి, సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎస్పీ సూచనలు చేస్తూ సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా వచ్చే గుర్తుతెలియని లింకులు, ఆన్‌లైన్ గేమింగ్, ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు వస్తాయనే ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా �babu.ఎఎఎవతీ-ఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు.

# బాధితుల గోప్యతను కాపాడటం అందరి బాధ్యత

### నగర పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :లైంగిక నేరాలు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసులతో పాటు చట్టపరంగా గోప్యత కల్పించాల్సిన ఇతర కేసుల్లో బాధితుల వ్యక్తిగత వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కేసులకు సంబంధించిన వార్తలను ప్రచురించే సమయంలో బాధితుల పేరు, ఫోటో, వీడియో, ఇంటి చిరునామా, విద్యాసంస్థ, ఉద్యోగ స్థలం, కుటుంబ సభ్యుల వివరాలు, గ్రామం లేదా కాలనీ పేరు, సోషల్ మీడియా ఖాతాల వివరాలు లేదా వారి గుర్తింపును ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వెల్లడించే ఎలాంటి సమాచారాన్ని ప్రచురించరాదని స్పష్టం చేశారు. ప్రింట్ మీడియా, న్యూస్ ఛానళ్లు, వెబ్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్, టెలిగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలలో బాధితుల గుర్తింపును బయటపెట్టే విధంగా వార్తలు, పోస్టులు, వీడియోలు లేదా చిత్రాలను ప్రచురించడం, ప్రసారం చేయడం లేదా షేర్ చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. భారత సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, భారతీయ న్యాయ సంహిత (బీవీఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్-ఎస్), పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)తో పాటు ఇతర సంబంధిత చట్టాల నిబంధనలను ప్రతి మీడియా సంస్థ, జర్నలిస్టు, సోషల్ మీడియా వినియోగదారు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు. బాధితుల గుర్తింపును బహిర్గతం చేయడం వల్ల వారికి, వారి కుటుంబ సభ్యులకు తీవ్రమైన మానసిక వేదన, సామాజిక ఇబ్బందులు, భద్రతాపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల బాధితుల గౌరవం, వ్యక్తిగత గోప్యత, హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల నిర్వాహకులు, ప్రతినిధులు, కంటెంట్ సృష్టికర్తలు, అలాగే సోషల్ మీడియా వినియోగదారులు బాధితుల గుర్తింపును ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వెల్లడించకుండా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. చట్టాలను ఉల్లంఘిస్తూ బాధితుల గుర్తింపును బహిర్గతం చేసినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోబడతాయని నిజామాబాద్ పోలీసు శాఖ హెచ్చరించింది.

# మై భారత్ జిల్లా సెలక్షన్ కమిటీ నామినిగా పిల్లి శ్రీకాంత్



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుడు, భాజపా కార్యకర్త పిల్లి శ్రీకాంత్ మై భారత్ నిజామాబాద్ జిల్లా కమిటీ నామినిగా నియమిస్తు మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ దేవేంద్ర వ్యాస్ ఉత్తర్వులు జారీ చేశారు. నవీపేట్ మండల కేంద్ర నివాసుడైనా శ్రీకాంత్ విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో కీలక బాధ్యతలు నిర్వహించారు. అనంతరం భాజపా యువ మోర్చా లో సైతం వివిధ స్థాయిలలో పని చేశారు. తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాల నుండి లా పట్టభద్రులయి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి జెఎసి లో తన ఉద్యమ సహచరులతో పాల్గొన్నారు. ప్రస్తుతం భాజపా ఐటి సెల్ భాద్యునిగా ఉన్నారు. తన నియమాకానికి సహకరించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, శాసన సభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, రాకేష్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, భరత్ రెడ్డి లకు పిల్లి శ్రీకాంత్ ధన్యవాదములు తెలిపారు.

**. . . మై భారత్ పోర్టల్**

మై భారత్ పోర్టల్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 31, 2023 న ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖలో అనుబంధంగా కొనసాగుతుంది. యువతలో సృజనాత్మకతను వెలికి తీయడం, దేశంలో ఉపాధి అవకాశలను వినియోగించుకునే విదంగా చూడటం, దేశ ప్రగతి పథంలో భాగస్వాములను చేయడం, మెగా ఈవేంట్ లలో పాల్గొనే విదంగా ప్రేరేపించడం తదితరాలను మై భారత్ అవగాహన కల్పిస్తుంది. వికసిత్ భారత్ లో భాగంగానే యువత మిలితం అయి ఉండాలని కోరుతుంది. సంకల్ప్ అభియాన్ అనే నినాదమే యువతలో ఉండాలని నేర్పుతుంది. 2026 ఆగస్టు, 2 న నషా ముక్త్ ప్లేడ్జ్ ను దేశవ్యాప్తంగా నిర్వాహించడానికి ఏర్పాట్లు చేస్తోంది మై భారత్.

# పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ, బతుకమ్మ :బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పాత బాన్సువాడ పల్లె దవాఖానను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశమైన ఎమ్మెల్యే, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, నివారణ చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని, పదవీ విరమణ పొందిన సిబ్బంది పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని నగర పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కొనియాడారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో జూలై నెలలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన సిబ్బందిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సి.టి.సి., జాన్కంపేట్ నిజామాబాద్‌కు చెందిన ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.శివరాం 42 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేశారు. ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్‌కు చెందిన ఆర్.ఎస్.ఐ చిట్టమల్ల ముత్తయ్య పోలీస్ శాఖలో 36 సంవత్సరాల సేవలు అందించి పదవీ విరమణ పొందారు. అదే విధంగా ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ కు చెందిన ఏ.ఆర్. ఎస్.ఐ కంటేదారి లక్ష్మణరావు 42 సంవత్సరాల సేవలను పూర్తి చేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అధిక పనిభారం మధ్య అంకితభావంతో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా వారికి ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, వారి పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ




శ్రీరాములు, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, ఎ.జగతి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ (అడ్మిన్) ధరణి కుమార్, ఎంటీఓ ఎస్.శేఖర్ బాబు, వెల్ఫేర్/హోంగార్డ్స్ విభాగం సతీష్ తదితరులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

# వడ్డెర హక్కుల సాధనకు సంఘటిత ఉద్యమాలు అవసరం

## జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు ఫీట్ల శ్రీధర్







నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :వడ్డెర సమాజం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం సంఘటితంగా ఉద్యమించాలని జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు ఫీట్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన జాతీయ వడ్డెర సంఘం నిజామాబాద్ – కామారెడ్డి ఉమ్మడి జిల్లా అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వడ్డెర సమాజం ఇప్పటికీ విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటోందని, హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. జాతీయ సలహాదారు దండి వెంకట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో వడ్డెర ప్రజల సేవలను ప్రభుత్వాలు గుర్తించి, విద్య, ఉపాధి, భూమి, గృహాలు, సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర సమాజానికి రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని కోరారు. యువత విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధిలో ముందుకు రావాలని, మహిళలు నాయకత్వంలో భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా నాయకులు పల్లపు మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ఎత్తరి రాములు, జిల్లా అధ్యక్షులు ఆర్. నర్సింహులు, ప్రధాన కార్యదర్శి భక్తుల శంకర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం అమానుషం

## ఇందల్వాయి ఎస్సై సుమలత



ఇందల్వాయి, బతుకమ్మ :అంటరానితనం అమానుషమని, దానిని పాటించడం చట్టరీత్యా నేరమని ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపారు. మండలంలోని గన్నారం గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల పరిరక్షణ చట్టం, అంటరానితనం నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ సుమలత, తహసీల్దార్ బాలయ్య, ఎంపీడీవో అనంతరావు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షకు సమాజంలో ఎలాంటి స్థానం లేదని, ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐ సుమలత మాట్లాడుతూ సమానత్వం, సామరస్యం, సామాజిక న్యా యం విలువలను కాపాడుతూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, కుల వివక్షకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ బాలయ్య మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులపై వివక్ష చూపడం చట్టవిరుద్ధమని తెలిపారు. గ్రామస్తులంతా ఐక్యతతో కలిసి మెలిసి ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. వివక్షకు పాల్పడినట్లు రుజువైతే నిబంధనల ప్రకారం శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ కుల, మత భేదాలకు అతీతంగా ప్రజలంతా పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి శంకర్, ఆనంద్ స్వామి, సర్పంచ్ సుజాత శ్రీనివాస్, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఉచిత కోచింగ్ దరఖాస్తుల పోస్టర్ ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కోచింగ్ కార్యక్రమాలకు సంబంధించిన దరఖాస్తుల ఆహ్వాన పోస్టర్‌ను శుక్రవారం నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వి. భుజంగరావు ఆవిష్కరించారు. బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే యూపీఎస్సీ సివిల్స్ 9 నెలల ఉచిత శిక్షణ కార్యక్రమానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఆగస్టు 7 గా నిర్ణయించారు. అదేవిధంగా బీసీ స్టడీ సర్కిల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గ్రూప్స్, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, పోలీస్ నియామక పరీక్షల కోసం నిర్వహించే ఐదు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఆగస్టు 14 గా పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలు తెలుసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీడబ్ల్యూబీసీడీవో రజిత, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సి.హెచ్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్ వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరు కావాలన్నారు.

# నాగేంద్రనగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




నాగేంద్రనగర్, బతుకమ్మ :గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో నాగేంద్రనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సీజనల్ వ్యాధుల నివారణపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సందె రంజిత్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ఆరోగ్యమే గ్రామ అభివృద్ధికి పునాది. ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రక్షిత, హెల్త్ అసిస్టెంట్ పండరి మోహన్, ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు సరస్వతి, లత, మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియాంకతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏర్గట్ల ఎస్సైపై ఆర్మూర్ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

ఏర్గట్ల, బతుకమ్మ :మండలంలోని బట్టపూర్ గ్రామ సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్ ఏర్గట్ల ఎస్సై రాజేశ్వర్‌పై ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాకు ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక రవాణా కేసులో స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు వివరాల ప్రకారం, బట్టపూర్ గ్రామ పరిధిలోని పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను జూన్ 4న రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని, తదుపరి కేసు నమోదు కోసం ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అయితే, స్వాధీనం చేసిన ట్రాక్టర్లలో ఒక ట్రాక్టర్‌కు సంబంధించిన కొత్త ఇంజన్‌ను తొలగించి, దాని స్థానంలో పాత ఇంజన్‌ను అమర్చినట్లు సర్పంచ్ ప్రవీణ్ యాదవ్ ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ ఆర్మూర్ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరినట్లు సర్పంచ్ వెల్లడించారు.



## ఏర్గట్ల విద్యార్థిని నూనె శ్రీనిధికి జాతీయస్థాయి బాల సాహిత్య పురస్కారం



ఏర్గట్ల, బతుకమ్మ :ఏర్గట్ల గ్రామానికి చెందిన విద్యార్థిని నూనె శ్రీనిధికి జాతీయస్థాయి పెందోట బాల సాహిత్య పురస్కారం లభించింది. పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీనిధి రాసిన "అమ్మమ్మ ప్రేమ" కథల పుస్తకం ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి తెలిపిన వివరాల ప్రకారం, సిద్దిపేటకు చెందిన శ్రీ వాణి సాహిత్య పరిషత్ ప్రతి సంవత్సరం నిర్వహించే బాల సాహిత్య పురస్కారాల్లో భాగంగా ఈ ఎంపిక జరిగింది. ఈ ఏడాది అనేక మంది విద్యార్థులు పోటీపడగా, వారిలో నలుగురు విద్యార్థుల రచనలు ఎంపికయ్యాయి. అందులో శ్రీనిధి రచించిన "అమ్మమ్మ ప్రేమ" కథల పుస్తకం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైంది. తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ సంపాదకత్వంలో వెలువడిన ఈ పుస్తకం గత సంవత్సరం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఆగస్టు నెలలో సిద్దిపేటలో నిర్వహించనున్న సాహిత్య పురస్కార సభలో శ్రీనిధికి ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు ప్రవీణ్ శర్మ తెలిపారు. జాతీయ స్థాయి బాల సాహిత్య పురస్కారం సాధించిన శ్రీనిధిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి అభినందిం చారు. ఏర్గట్ల గ్రామానికి చెందిన విద్యార్థిని జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో శ్రీనిధి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీనిధి సాధించిన ఘనతపై పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఏర్గట్ల మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## గుమ్మిర్యాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



ఏర్గట్ల, బతుకమ్మ :గుమ్మిర్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ, శిబిరంలో ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు అవసరమైన మందులను కూడా ఉచి తంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. గ్రామ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు గోదావరి తీర ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వైద్య సిబ్బంది, కారోబార్ మా రుతి, సీహెచ్ఓ వంశీ, ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు లత, మౌ నిక, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐ ఆంజనేయులు పదవి విరమణ కార్యక్రమం




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ సిఐడిలో సిఐ ఆంజనేయులు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్ లోని సిఐడి డీజీపీ కార్యాలయంలో సిఐడి డిఐజీ పరిమిల హన నూతన్, హైదరాబాద్ ఎస్పీ డా.బి.నవీన్ కుమార్ లు సిఐ ఆంజనేయులుకు మెమోంటో, శాలువాతో సత్కరించారు. 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో ఆంజనేయులు పని చేసి విజయవంతంగా సర్వీసు పూర్తి చేశారు. ఎస్సైగా విధుల్లో చేరిన ఆంజనేయులు మెదక్, కామారెడ్డి, పిట్లం, సిద్దిపేట్, సంగారెడ్డి, గజ్వేల్ జిల్లాల్లో పని చేశారు. నిజామాబాద్ సిఐడి విభాగంలో సిఐగా ఆంజనేయులు పదవి విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుటుంబ సభ్యులతో పాటు సిఐడి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతంగల్ రామ్ కిషన్ రావు





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :కుల, మత, వర్గ విభేదాలకు అతీతంగా ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలిచిందని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతంగల్ రామ్ కిషన్ రావు అన్నారు. దేశ సమైక్యత, భారత మాత రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో ఉన్న స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగ విద్యార్థులతో జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్. సిద్దయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మాన్ని రూరల్ సీఐతో పాటు పోతంగల్ రామ్ కిషన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ కిషన్ రావు మాట్లాడుతూ, దేశభక్తి, జాతీయ భావాలను ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వందేమాతరం గీతానికి పార్లమెంటులో ఆమోదం లభించిన రోజు చారిత్రకమైనదని పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజలు కుల, మత భేదాలు లేకుండా కలిసి జీవిస్తూ భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శ ప్రజాస్వామ్య దేశంగా నిలిపారని తెలిపారు. దేశ సరిహద్దుల్లో భారత సైనికులు ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణ కోసం సేవలందిస్తున్నారని కొనియాడారు. భారతమాత రక్షణ, దేశ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. అనంతరం విద్యార్థులు నగరంలోని పురవీధుల గుండా జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి పలువురు పెద్దలకు జెండాలను అందజేశారు. దేశ సమైక్యత, భారతదేశ గొప్పతనాన్ని తమ ర్యాలీ ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సొసైటీ సభ్యులు తాటి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

### విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి




కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా సదాశివానగర్ మండలం మరకల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. మై భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కామారెడ్డి జిల్లా స్థాయి పోటీల్లో కళాశాల విద్యార్థినులు వివిధ విభాగాల్లో పాల్గొని విజయాలు సాధించారు. డ్యాన్స్ విభాగంలో శ్రావ్య అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి సాధించగా, నినాద రచన పోటీలో కె. మానస ద్వితీయ బహుమతి, భార్గవి తృతీయ బహుమతి పొందారు. అలాగే కవితా రచన విభాగంలో ప్రశర్ష ద్వితీయ బహుమతి, వక్తృత్వ పోటీలో రాజ భవాని ద్వితీయ బహుమతి, గాన పోటీలో కె. సుప్రియ తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి విజేతలను అభినందించారు. విద్యార్థినులు ఇలాంటి పోటీల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ, సభ్యులు మౌనిక, యువరాణి, కృష్ణవేణి తదితరులు విజేతలను అభినందించి, వారి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## బోధన్ దర్గాలో ఉర్సు మహోత్సవాల్లో పాల్గొన్న సీపీ

బోధన్, బతుకమ్మ :బోధన్ పట్టణంలోని ప్రముఖ దర్గా హజ్రత్ షా జలాల్ బుఖారీ (రహ్.) వారి 675వ ఉర్సు మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో సంప్రదాయబద్ధంగా చాదర్ సమర్పించి, గులాబీ పువ్వులు అర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఉర్సు మహోత్సవాల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్‌కు దర్గా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్‌హెచ్ఓ వెంకట్ నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ, దర్గా కార్యదర్శి ముక్తాదారు, మత పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఖండెబల్లార్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



జుక్కల్, బతుకమ్మ:జుక్కల్ మండలంలోని ఖండెబల్లార్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల పురోగతిని తెలుసుకొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, వారి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులను కూడా త్వరితగతిన మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖండెబల్లార్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. అలాగే జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తమ నియోజకవర్గంలో మరిన్ని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

బతుకమ్మ
1 ఆగస్టు 2026 శనివారం

# బహుళజాతి కంపెనీలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## స్టార్టప్ కంపెనీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ టీ హబ్ లో మల్టీ నేషనల్ కంపెనీలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని బైపాస్ లో గల టీ హబ్ లో ఎన్ఎన్ ఏఐ సొల్యూషన్స్ స్టార్టప్ కంపెనీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచి కంపెనీలు ఉంటే ఇందూరు యువత బయటి రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు ఇటీవల తాను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుని కలిసే విన్నపించాలని గుర్తు చేశారు. వచ్చే వారంలో నిజామాబాద్కు విచ్చేసి ఇక్కడి పరిస్థితులను తెలుసుకుంటానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక్కడి యువతకు టాలెంట్ ఉందని, వారికి మంచి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. ప్రస్తుతం టీ హబ్లో కేవలం 12 కంపెనీలు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రస్తుతం మొదటి ఐటీ కంపెనీ రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఏఐ శకం నడుస్తోందని, ఇందుకు సంబంధించిన కంపెనీ ప్రారంభించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎన్ఎన్ ఏఐ సీఈవో నజీబుద్దీన్, బిజెపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.






# నిద్రలేమి సమస్యకు కారణాలు ఇవే.. బయటపడాలంటే ఏం చేయాలి..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో చాలామంది నిద్రకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఉద్యోగ ఒత్తిడి, వ్యక్తిగత బాధ్యతలు, మొబైల్ వినియోగం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి కారణాల వల్ల నిద్రలేమి సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. తగినంత నిద్ర లేకపోవడం లేదా అసమయాల్లో నిద్రపోవడం వల్ల తక్షణ ప్రభావాలతోపాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరిపడా నిద్ర లేకపోతే చిరాకు, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గడం, పనితీరు మందగించడం వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో బరువు పెరగడం, రోగనిరోధక శక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలకు కూడా ఇది దారితీస్తుంది. రాత్రి నిద్రకు ముందు అధికంగా టీ లేదా కాఫీ తాగడం నిద్రకు పెద్ద అడ్డంకిగా మారుతుంది. వీటిలో ఉండే కెఫీన్ మెదడుకు అలసట సంకేతాలను పంపే అడెనోసిన్ అనే రసాయన ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో మెదడు చురుకుగా ఉండి నిద్ర పట్టడం ఆలస్యం అవుతుంది. అందుకే రాత్రి భోజనం తర్వాత కెఫీన్ ఉన్న పానీయాలకు దూరంగా ఉండటం మంచిది.

**ధూమపానం చేయడం, రాత్రిపూట అధికంగా తినడం..**

ధూమపానం చేసే వారిలో కూడా నిద్ర నాణ్యత దెబ్బతింటుంది. ముఖ్యంగా గాఢనిద్ర, రెమ్ నిద్ర సమయం తగ్గిపోవడంతోపాటు నికోటిన్ ప్రభావం తగ్గిన కొద్దిసేపటికే మళ్లీ మేల్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పడకపై చేరిన తర్వాత మొబైల్ చూడటం, పుస్తకాలు చదవడం లేదా ఇతర పనులు చేయడం కూడా నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇలా చేయడం వల్ల



మెదడు మంచాన్ని విశ్రాంతి తీసుకునే ప్రదేశంగా కాకుండా ఇతర కార్యకలాపాల కోసం ఉపయోగించే ప్రదేశంగా గుర్తుంచుకుంటుంది. కాబట్టి అలాంటి పనులు మరో గదిలో ముగించుకుని, నిద్ర కోసం మాత్రమే మంచంపైకి వెళ్లడం ఉత్తమం.
రాత్రి నిద్రకు ముందు అధికంగా భోజనం చేయడం లేదా తిన్న వెంటనే నిద్రించడం వల్ల అజీర్ణం, గుండెల్లో మంట వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.
ఇవి నిద్రకు అంతరాయం కలిగిస్తాయి. అందువల్ల రాత్రి భోజనం మితంగా చేసి, నిద్రకు కనీసం రెండు నుంచి మూడు గంటల ముందే పూర్తి చేయడం మంచిది.

**వీటిని తీసుకుంటే మేలు..**

మంచి నిద్రకు కొన్ని సహజ ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అశ్వగంధలో ఉండే కొన్ని సహజ పదార్థాలు ఒత్తిడిని తగ్గించి ప్రశాంతమైన నిద్రకు తోడ్పడితాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆందోళన, అలసట వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అరటిపండులో మెగ్నిషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి కండరాలను సడలించి శరీరానికి విశ్రాంతిని అందిస్తాయి. అలాగే ఇందులోని కార్బోహైడ్రేట్లు కూడా నిద్రమత్తును పెంచడంలో సహాయపడతాయి. అవిసె గింజలు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, మెగ్నిషియం, ట్రిప్టోఫాన్‌లకు మంచి మూలం. ట్రిప్టోఫాన్ శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మానసిక ప్రశాంతత పెరిగి మంచి నిద్రకు సహకరిస్తుంది. బాదంపప్పులో కూడా మెగ్నిషియం ఎక్కువగా ఉంటుంది. ఇది కండరాలను రిలాక్స్ చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. దీంతో నిద్ర నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుంది.

**తలకు స్వల్పంగా మసాజ్ చేస్తే..**

గోరువెచ్చని పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం శరీరంలో సెరొటోనిన్‌గా మారి మెదడుకు ప్రశాంతతను కలిగిస్తుంది. అందువల్ల నిద్రకు గంట ముందు గోరువెచ్చని పాలు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆహారాలను నిద్రకు కనీసం 45 నిమిషాల నుంచి గంట ముందు తీసుకోవడం మంచిది. అలాగే తలకు స్వల్పంగా మసాజ్ చేయడం లేదా కొన్ని నిమిషాల పాటు గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల కండరాలు, నరాలు సడలిపోయి ప్రశాంతమైన నిద్రకు సహాయపడుతుంది. నిరంతరం నిద్రలేమి సమస్య ఉంటే మాత్రం స్వయంగా చికిత్స చేసుకోకుండా వైద్య నిపుణులను సంప్రదించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# నెయ్యి రుచికరమైన ఆహారంగానే కాదు, ఆరోగ్య సమస్యలను తగ్గిం చడంలోనూ ఇలా పనిచేస్తుంది..

నెయ్యిని ఆహారంలో భాగంగా తీసుకోవడం భారతీయ ఇళ్లలో సర్వసాధారణం. అయితే ఈ నెయ్యి కేవలం రుచిని పెంచడానికే కాదు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేదం పేర్కొంటోంది. ఈ చిట్కాలను వైద్య సలహాతో మాత్రమే పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నెయ్యిని భారతీయ సంప్రదాయంలో ఎంతో విలువైన ఆహారంగా భావిస్తారు. బలహీనత, పొడి చర్మం, కీళ్ల నొప్పులు వంటి అనేక సమస్యలకు ఇది ఉపయోగపడుతుందని చాలాకాలంగా విశ్వసిస్తున్నారు. ముఖ్యంగా వాతావరణం చల్లగా ఉన్న సమయంలో శరీరానికి వెచ్చదనం అందించడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చాలామంది రోజువారీ ఆహారంలో నెయ్యిని తప్పకుండా చేర్చుకుంటారు. జలుబు, ముక్కు దిబ్బడ లేదా సైనసైటిస్ వంటి సమస్యలు వచ్చినప్పుడు కూడా నెయ్యితో చేసే కొన్ని ఇంటి చిట్కాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.
వాటిలో ఒకటి నెయ్యిలో కొన్ని వెల్లుల్లి రెబ్బలను స్వల్పంగా వేయించి గోరువెచ్చగా తినడం. ఇది శరీ రానికి వేడి అందించి ఉపశ మనం కలిగిస్తుంది.



**చలి ప్రభావం ఎక్కువగా ఉంటే..**

మరో సంప్రదాయ పద్ధతి ఏమిటంటే.. గోరువెచ్చని నెయ్యిని ఛాతి, చేతులు, కాళ్లపై మర్దనా చేయడం. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు శరీరంలోని ఈ భాగాల ద్వారా చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. నిద్రపోయే ముందు కొద్దిగా గోరువెచ్చని నెయ్యిని చేతులు, కాళ్లకు రాస్తే శరీరం వెచ్చగా ఉండటంతోపాటు చర్మం పొడిబారకుండా కూడా సహాయపడుతుంది. ఆయుర్వేదంలో నస్య (ఛీఖింఖి) అనే చికిత్సా విధానంలో గోరువెచ్చని స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ముక్కులో కొన్ని చుక్కలు వేయడం గురించి కూడా ప్రస్తావిస్తారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఈ విధానం పాటిస్తే ముక్కు దిబ్బడ తగ్గి ఉపశమనం లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.
తీవ్రమైన దిబ్బడ ఉన్నప్పుడు ఉదయం, రాత్రి నిద్రకు ముందు రోజుకు రెండు సార్లు చేయవచ్చని కూడా పేర్కొంటున్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్



ఏర్గట్ల, బతుకమ్మ :గుమ్మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోమ రాజారెడ్డి, తాళ్ల రాంపూర్ మాజీ సొసైటీ అధ్యక్షుడు సోమ గంగారెడ్డి తండ్రి సోమ చిన్న గంగారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గుమ్మిర్యాల గ్రామానికి చేరుకుని సోమ రాజారెడ్డి, సోమ గంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ, సోమ చిన్న గంగారం మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, గుమ్మిర్యాల సర్పంచ్ దేశబోయిన జమున సంజీవ్ యాదవ్, కమ్మర్‌పల్లి వైస్ గంగారెడ్డి, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి, దొంచంద ఉపసర్పంచ్ ఆసిరెడ్డి హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏర్గట్ల జీపీ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ చేసిన సర్పంచ్



ఏర్గట్ల, బతుకమ్మ :ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, వర్షాల నుంచి రక్షణ పొందేందుకు ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి వారికి రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, ఇతర అభివృద్ధి పనుల్లో నిత్యం సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ, వర్షాకాలంలో తమ ఆరోగ్య పరిరక్షణ కోసం రెయిన్ కోట్లు అందజేసిన సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లోలం శ్యామ్, కారోబార్ సాయన్న, ఎండీ రఫీక్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు లేక వీబీజీఆర్ఎంజీ ఉద్యోగుల అవస్థలు

### ఉద్యోగుల పెన్డౌన్

భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూరు మండల కేంద్రంలోని వీబీ జీఆం ఎంజీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు గత మూడు నెలల జీతాలు అందలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు పెండింగ్లో ఉన్న పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పెన్డౌన్ చేశారు. వీబీజీఆర్ ఎంఎంజీ సంస్థ యాజమాన్యం మూడు నెలల జీతాలను ఇప్పటివరకు చెల్లించలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు,ఇతర ఖర్చులతో సిబ్బంది అప్పుల పాలవుతున్నామనీ చెప్తున్నారు కొత్త పే స్కేల్ ఫైల్ కూడా నెలలు తరబడి పెండింగ్లో ఉందని దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభలో హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయడంతో పాటు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

